ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 21 ఫిబ్రవరి, 2025 | పేజీలు :8

## నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత నరేందర్‌రెడ్డిదే



మెయిన్‌లో...

# ఐదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకా లేదు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

### రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఐదేండ్ల పాటు కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వానికి ఎటువంటి ఢోకా లేదని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బిఆర్‌ఎస్ నేతలు భ్రమలో ఉన్నారని, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్‌కు ఒరిగేదేమీ లేదని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థినే నిలబట్టలేకపోయిందన్నారు. అందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపి మద్దతునిస్తోందని స్పష్టమవుతోందన్నారు. ప్రధాన ప్రతిపక్షం బిఆర్‌ఎస్‌తో తామెలా నడుస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, లోపాలు ఖచ్చితంగా ఎత్తి చూపుతామన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లు కలిసి నడుస్తూ కాంగ్రెస్‌పై కుట్రలు పన్నుతోందన్నారు. హత్య రాజకీయాలను క్షమించేది లేదన్నారు. భూపాలపల్లి హత్య విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఖచ్చితంగా తప్పు చేసింది ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు. పది సంవత్సరాలలో బిఆర్‌ఎస్ చేసిన అవినీతిని పకడ్బందీగా బయటకు తీస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రభుత్వ ప్రమేయం లేకుండా పనిచేసుకుంటుందని స్పష్టం చేశారు. వామన్‌రావు దంపతుల హత్య కేసు సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదంటూ బిఆర్‌ఎస్ ఇంకా భ్రమలోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వం అంతా పటిష్టంగా ఉందని, ఎటువంటి బేషజాలు లేవన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ ఎక్కడా పడిపోలేదని, ఐదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. కమీషన్లు తీసుకుంటున్నారన్న పదం పనికిరాని విషయమన్నారు. కృష్ణా జలాలలో రాజీ లేకుండా తెలంగాణకు వచ్చే వాటా ఖచ్చితంగా వస్తాయన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం తదితరులున్నారు.

# స్కిల్ కమిటీ జిల్లా సమావేశం

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్కిల్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్తమ్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పరిశ్రమలకు సంస్థలకు అనుగుణంగా యువతకు ఎలాంటి స్కిల్‌లో తర్ఫీదు ఇస్తే త్వరలో ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్ లత జిల్లా స్కిల్ కమిటీ సభ్యులకు జిల్లా పరిశ్రమలకు అనుగుణంగా ఎలాంటి నూతన పరిశ్రమలు నెలకోల్పుటకు అవకాశం ఉంటుంది అనే అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ కమిటీ కన్వీనర్ డిఆర్‌డివో, ఎస్ సి, బీసి , మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, మెప్మా పరిశ్రమల అధికారి, లేబర్ ఆఫీసర్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్, రాయికల్ మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్, చెన్నకేశవ రైస్ మిల్లరస్ అసోసియేట్ రఘుపతి, ఎన్‌జివోలు పాల్గొన్నారు.



# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భందగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలావాలని ఆకాంక్షించారు.విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి,జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు,క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మసేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారథ్యంలో ధ్యానం,యోగ,నైతిక విలువలతో కూడిన విద్య,ఆటలు,మార్షల్ ఆర్ట్స్ వంటివి జోడిస్తూ,విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని,ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించకనే,తమ పెళ్లి గురించి ఆలోచించాలని,ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు.అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు.లెక్కలను చేయించి జవాబులు రాబట్టారు.అంతకు ముందు కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు,ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి,తహసీల్దార్ జానకి,ఎంపిడిఓ రాధా,విద్యాశాఖ అధికారులు పద్మ,యన్.ప్రవీణ్ కుమార్,వినోద్ కుమార్,కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నవిత,ప్రత్యేక అధికారినులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో క్లాస్‌త్రీ, ఫోర్ కేడర్లలో ఉద్యోగాలను నియమించాలి



ప్రజాపక్షం/కరీంనగర్: భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసిలో వెంటనే క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రద్దు చేసిన యూనియన్ గుర్తింపును పునరుద్దరించాలని ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు ఒక గంట పాటు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. జాతీయ యూనియన్ పిలుపు మేరకు స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. డివిజనల్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసే దిశలో భాగంగా ప్రభుత్వం ఐఆర్‌డిఏఐ అనే శిఖండిని ఉపయోగిస్తూ ఎల్ఐసిపై దాడి చేస్తున్నదన్నారు. ఉద్యోగులపై పడుతున్న అదనపు భారాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని ఆరోపిస్తూ పాలసీదారులకు మరింత మెరుగైన సేవ అందించడం కోసం క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్లలో వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో యూనియన్లకు ఎన్నికలు నిర్వహించి గుర్తింపునిచ్చారని, ఒక్క ఎల్ఐసిలో మాత్రమే 1968లో ఆటోమేషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమించినందుకు రద్దు చేసిన గుర్తింపును ఇప్పటి వరకు తిరిగి ఇవ్వకపోవడం అన్యాయన్నారు. ఉద్యోగులలో దాదాపు 90 శాతం సభ్యత్వం ఉన్న ఆల్ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని, లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇన్సూరెన్స్ కార్పోరేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ కాంతం మాట్లాడుతూ అనేక తరాలుగా ఉద్యోగులు చేసిన గొప్ప సేవ ఫలితంగానే ఎల్ఐసి ఈ స్థాయికి చేరిందని, దేశానికి ఆర్థిక వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. ఉద్యోగుల నియామకాలు వెంటనే చేపట్టాలని, యూనియన్ చేసే పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. డివిజన్ నాయకులు వామన్‌రావు, సూర్యకళ, సత్తయ్య, బసవేశ్వర్, అనుపమ, శ్రీలత, డివో యూనిట్ నాయకులు మహేష్, ప్రభాకర చారి, బ్రాంచ్ వన్ నాయకులు డి.శ్రీనివాస్, బి. శ్రీనివాస్, నాయకులు వెంకటస్వామి, రాజ నరసింగరావు తదితరులున్నారు.

## ఉనికి పెంచుకునేందుకే తప్పుడు ఆరోపణలు

ప్రజాపక్షం/రామగుండం : బీఆర్ఎస్ పార్టీలో ఉనికి పెంచుకొని ఎదిగేందుకే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడంటూ ఆ పార్టీ నాయకుడు కౌశిక హరిపై కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రామగుండం పట్టణంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన సొంత ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యత ఇచ్చే కౌశిక హరి ప్రజల కోసం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. హరి తరచూ పార్టీలు మార్చుతూ, నమ్మిన వారిని నట్టేట ముంచుతూ ఎవరితో కూడ విశ్వాసంగా ఉండని వ్యక్తిగా ముద్రపడిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పట్టువదలని విక్రమార్కుడిలాగా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేసినందు వల్లే నేడు కొత్త విద్యుత్తు ప్రాజెక్టు రామగుండంలో వస్తున్నదనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజుల్, కాంగ్రెస్ నాయకులు సిరిసెట్టి సతీష్ గౌడ్, ఎండి.మోయిన్, ఎండి.అప్సర్, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, కె.దివాకర్, ఎండి.రషీద్, ఎస్.సతీష్‌గౌడ్, ఎండి.ముజాహిద్, సూర తార, కిరణ్‌గౌడ్, లక్ష్మణ్, శెట్టి మల్లేష్, ఇ.ప్రణీత్, మెహరాజ్, జలీల్, తాజ్‌భాయ్‌లు పాల్గొన్నారు.

## 40ఏండ్ల పాలనలో ప్రజలకు ఏం చేసిండో చెప్పాలే...

ప్రజాపక్షం/మంథని: మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లు అధికారం ఇస్తే మీ పాలనలో ప్రజలు ఏం చేసిండ్లో సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజ గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా మంథని మాజీ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలపక్షాన ఎమ్మెల్యే బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. దుద్దిళ్ల కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు 8సార్లు ఓట్లు వేసి అవకాశం కల్పించారని ఆయనగుర్తు చేశారు. మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిష్టర్ అయ్యారని, ఈ క్రమంలో నియోజకవర్గానికి ఎంతో ప్రయోజనం, అభివృద్ధి జరుగుతుందని భావించినప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ మాచిడి రాజుగౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్, పుప్పాల తిరుపతి, కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ కృషితోనే 'ఎల్లంపల్లి' ఎత్తిపోతలు పూర్తి!



ప్రజాపక్షం/అంతర్గాం : రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌పై బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి చేసిన ఆరోపణలను నిరూపించాలని ఆతర్వాతే ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ సవాల్ విసిరారు. గురువారం అంతర్గాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో ఓవైపు అన్నివిధాల అభివృద్ధి జరుగుతుండగా వాటిని చూడకుండా గుడ్డివాడిలాగా హరి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ఉనికి తెచ్చుకోవాలని హరి ప్రయత్నిస్తున్నాడని మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం అన్నారు. ఇసుక, బూడిద అక్రమ రవాణాను అడ్డుకున్న ఘనత ఎమ్మెల్యేదేనన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల ఉసురు బోసుకున్నది బీఆర్ఎస్ నాయకులు కాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో పూర్తి చేయలేకపోయిన ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పూర్తి చేసిన విషయం నియోజకవర్గంలోని ప్రజలందరికి తెలుసన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్రు హన్మాన్‌రెడ్డి, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మద్దీ తిరుపతిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, నాయకులు గాదె సుధాకర్, సింగం కిరణ్‌గౌడ్, బరుపటి శ్రీనివాస్, నాగరాజు, బుజ్జిబాబు, అక్షయ్, పాల్గొన్నారు.

## గర్భవతుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : గర్భవతుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యశాఖ శాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్నకుమారి తెలిపారు. గురువారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మహిళా ఆరోగ్య కార్యకర్తలకు గర్భవతుల ప్రమాదకర లక్షణాల గుర్తింపు, చికిత్స, నిర్వహణ మరియు దక్షత శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు . ఈ శిక్షణను రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన డాక్టర్ స్రవంతి శిక్షణ ఇవ్వడం జరిగినదని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలందరికీ ఈ శిక్షణను ఈ నెల 20 మరియు 21 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రమాదకర లక్షణాలు గల గర్భవతులను గుర్తించడం ఎలా, వాటి నిర్వహణ పైన అవగాహన కల్పించడం మరియు మెళకువలు నేర్పించడం జరుగుతుందని,అర్మాన్ అనే యాప్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలకు గర్భవతుల ప్రమాదకార లక్షణాలు నిర్వహణకు సంబంధించిన అవగాహన వీడియోలను, సమాచారం అందించడం ద్వారా నూతన పరిజ్ఞానంను పెంపొందించుకుంటారని ,దీనివలన ప్రమాదకార లక్షణాలు గల గర్భవతులకు సరియైన సేవలు, సలహాలు అందించటం జరుగుతుందని, మాతృ మరణాలను తగ్గించవచ్చు అని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు మహిళా ఆరోగ్య కార్యకర్తలు వినియోగించుకోవాలని కోరారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు



ప్రజాపక్షం/గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రామగుండం నగరపాలక మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, గోదావరిఖని నగర అధ్యక్షుడు బొంతల రాజేష్‌లు అన్నారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చేయకుండా అక్రమాలకు పాల్పడినందు వల్లే ప్రజలు ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ది చెప్పారన్నారు. ప్రజల సౌకర్యం కోసం రహదారుల వెడల్పు, దుకాణాల సముదాయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చేనెలాఖరులోగా పనులు పూర్తి అవుతాయని అపుడు తాము చేసింది ప్రజల కోసమా? కాదా? అనేది తేల్చుకోవాలన్నారు. వందల కోట్లు నిధులు తెచ్చామని చెబుతున్న హరి బీఆర్ఎస్ పాలనలో ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. పార్టీలు మారుతూ తనను నమ్మిన వారిని ముంచుతూ అందరిని హరి అనిపించిన కౌశిక హరి ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లేదన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద ఎవరి పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో తేల్చుకుందామని, ముఖాముఖి మాట్లాడేందుకు రావాల్సిందిగా సవాల్ విసిరారు. ఉనికి కోసమే పాత్రికేయుల సమావేశాలు ఏర్పాటు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని వారు తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, శివలు పాల్గొన్నారు.

## మేము రోడ్డున పడింది బిఆర్ఎస్ పాలనలోనే...!

ప్రజాపక్షం/గోదావరిఖని: రామగుండం నియోజవకర్గంలో బూడిద, ఇసుక అక్రమాలు ఎక్కడ కూడ జరగడంలేదని సామాన్యులకు అందుబాటులో ఇసుక, స్థానిక లారీలకు బూడిద లోడింగ్, ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారంలో తమ లారీలకు రవాణా లోడింగ్ లభిస్తున్నదని గోదావరిఖని ప్రాంత లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రామగుండం ప్రాంత టిప్పర్ లారీ అసోసియేషన్ బడికెల రాజశేఖర్ అన్నారు. గురువారం గోదావరిఖని గంగానగర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో లోడింగ్, రవాణా ఉపాధి లేక లారీ యాజమానులు, డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. గ్రీన్ టాక్స్, ఫిట్‌నెస్ ఛార్జీల పేరిటా తమను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రస్తుత లారీ లోడింగ్ రవాణా స్థితిగతుల గురించి తెలుసుకోకుండా ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరిని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతోనే తాము మళ్లీ ఆర్థికంగా బలోపేతం అవుతున్నామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మామిడాల చంద్రయ్య, ఇసంపల్లి రవి, ఆముల సత్తయ్య, కరీం, సతీష్, సుభాని, టి.రమేష్, పి.తిరుపతి, అనిల్‌కుమార్, ఎం.రాజేందర్, సిరాజ్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల్లో భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/గోదావరిఖని : సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేసే వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్లకు భద్రత అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. గోదావరిఖని ఇల్లందు క్లబ్‌లో ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు భద్రత పరంగా చేపట్టాల్సిన కార్యచరణపై చర్చించారు. గనుల్లో ఆచరణాత్మకంగా అమలు చేయాల్సిన భద్రత అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డీఎంఎస్(మెకానికల్) సుధీర్ జి.భైసారే, డీడీఎంఎస్(మైనింగ్) బానోతు వెంకన్న, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్‌వి.సూర్యనారాయణ, డీఎంఎస్(ఎలక్ట్రికల్) విశ్వనాథ్ బిహేరా, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, డిప్యూటి సెక్రటరీ మద్దీ ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, అధికారుల సంఘం కార్యదర్శి పెద్ది నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే అర్హత హరికి లేదు!

ప్రజాపక్షం/పాలకుర్తి : నిరంతరం రామగుండం నియోజకవర్గం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరికి లేదని, ఎమ్మెల్యేపై హరి చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నట్లు పాలకుర్తి మండలం బసంత్ నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం పర్మినెంటు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, కన్నాల ప్యాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ లబ్ది కోసమే హరి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, వెంటనే ఎమ్మెల్యేకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకనైన తన పద్దతి మార్చుకోకుంటే ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**ఈ సమావేశంలో**

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, కేశోరాం పర్మినెంటు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంటు పర్వవేణి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, నాయకులు మంచినీళ్ల భాస్కర్, అమ్ముల కుమారస్వామి, పయ్యావుల శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో కెజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/పాలకుర్తి : సిరిసిల్లలో స్పార్క్ కుంగుఫూ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పుట్నూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకున్నారు. పెద్దపల్లిలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. కరాటే శిక్షకులు రామ్ లక్ష్మణ్, కె.సదానందం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తొమ్మిది బంగారు, వెండి పతకాలను విద్యార్థినిలు సాధించారు. విజేతలను విద్యాలయం ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు అభినందించారు.

# విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు ట్రైసైకిల్స్ పంపిణీ

ప్రజాపక్షం/కొత్తపల్లి: ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు ట్రైసైకిళ్లు 13, వీల్ చైర్లు 10, చేతి కర్రలు 8, వినికిడి పరికరాలు 15 అందజేశారు. కరీంనగర్‌లోని లయోలా మహిళా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, జూనియర్ జడ్జి సరళారేఖ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి సబిత, సంస్థ నుంచి మదర్ అనిస్, ప్రాజెక్టు డైరెక్టర్ ప్రీత, సిస్టర్ దీప్తి, సిస్టర్ వేళాంగిణి, సిస్టర్ షారోన్‌లు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రీత మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి దీటుగా పనిచేస్తున్నారని, ప్రజలకు సేవ చేయడంలో ముందుండడం అభినందనీయమన్నారు. దివ్యాంగుల హక్కులు, చట్టాలపై వివరించారు. లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్, సెయింట్ అల్ఫోన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ సంతోష్,



పోస్టలన్స్ సిస్టర్స్, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప, స్రవంతి, మౌనిక, సరిత, పద్మ, జమున తదితరులున్నారు.

## ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



ప్రజాపక్షం/పాలకుర్తి : రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఎన్నికల్లో గెలిచాక ప్రభుత్వంపై ఒత్తిడి చేసి వందల కోట్లు నిధులు తీసుకురావడం వల్లనే నేడు రామగుండం నగరపాలక ప్రాంతంతో పాటు అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అవగాహన లేకుండా అసత్యపు ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరికి పాలకుర్తి మండలం ఎల్లాపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి చిట్టబోయిన రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము హితువు పలికారు. గురువారం ఎల్లాపల్లి గేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో తాము చేయలేని అభివృద్ధిని మక్కన్‌సింగ్ చేస్తున్నాడనే అసూయ, అక్కసుతో తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో నాయకులు హరినాథ్‌రెడ్డి, బూర్ల శ్రీనివాస్, కన్నూరి శంకర్, మానాల ప్రభాకర్, డి.మల్లేష్, ఇ.అంజి, సి.చందు, జి.శ్యామ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, బి.సాయి, బి.శంకరయ్య, జి.రామచందర్, పి.లక్ష్మయ్య, సి.శ్రీనివాస్, ఎం.బ్రహ్మానందరెడ్డిలు పాల్గొన్నారు.

## పనివేళలకు అనుగుణంగా బస్సులు నడిపించాలే...

ప్రజాపక్షం/మంథని: ప్రభుత్వ కార్యాలయాల పనివేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని మంథని కాంగ్రెస్ నాయకులు కోరారు. గురువారం మంథని ఆర్టీసీ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంథని నుంచి వివిధ ప్రాంతాల్లో అనేక మంది ఉద్యోగాలు చేస్తున్నారని, అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన వారు సైతం మంథనిలో పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగులు సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సుల సమయాలను పునరుద్ధరించాలని, సమయాలను మార్చితే ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ కార్యాలయ పని వేళలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోటికారి కిషన్‌జీ, మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండారిప్రసాద్, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు. గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు,పాక మహేష్, భైరగోని గెల్లు మధుకర్ యాదవ్, ఆలేటి సంపత్ కుమార్, అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

ప్రజాపక్షం/రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చినమల్లె అంజిరెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు పట్టభద్రుల ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిచాల గ్రామంలోని గ్రాడ్యుయేట్లను కలిసి అంజిరెడ్డికి



మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పు శ్రీనివాస్, కాడె నర్సింగం, మండల ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు గర్వందుల నవీన్, రేగూరి దిలీప్, వీర్ల రామచందర్‌రావు, ముచ్చె రాజేందర్, సిరిపురం సాగర్, రుద్ర నితీష్ తదితరులున్నారు.

## ఎంఇఓ ఎఫ్ఏసి ని సస్పెండ్ చేయించడం సరికాదు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ముత్తారం మండల ఎంఈఓ పనిచేస్తున్న ఓదెలును రాజకీయాలను పాఠశాలకు తీసుకువచ్చిన కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన స్వార్థ రాజకీయ



వ్యక్తులు దళిత జాతికి చెందిన ఓదెలపై ప్రయోగించి అతనిపై జిల్లా కలెక్టర్ డీఈవో పెద్దపల్లి కి ఫిర్యాదు చేయడం సరి కాదని ఒక రాజకీయ పార్టీకి మరొక రాజకీయ పార్టీకి పడ రాజకీయాలను ఉపయోగించి ఇరువురాల ఓదెలను ఎంఈఓ గా అడవి శ్రీరాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గా సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అతని మాటలను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేసి అతని ఎంఈఓ పదవి నుండి తీసివేయించి వారికి అనుకూలంగా ఉండే వారి కులానికి చెందిన వ్యక్తిని ఎంఈఓ గా ఏర్పాటు చేయించుకో గలిగారని, అధికార పార్టీ నాయకులు ఒక దళిత అధికారి పై మరో దళితునితో ఫిర్యాదు చేయించిన ఘనత అడవి శ్రీరాంపూర్ రాజకీయాలకు చెల్లుతుందని,ఆ ప్రధానోపాధ్యాయులు 26 జనవరి రోజున పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వమే నిధులు ఇచ్చిందని అతను ఉపన్యాసంలో పేర్కొనడం జరిగింది అంతే కాకుండా రాష్ట్రంలోనే అన్ని రకాల వసతులు కలిగిన ఏకైక పాఠశాల అని టీ ఫైబర్ ద్వారా నెట్ కనెక్షన్ కలిగిన మొదటి పాఠశాల అని కొనియాడటమే కాకుండా తరగతి గదిలో ప్రతి క్లాస్ కి ఐఎఫ్పి ప్యానెల్స్, టి ఫైబర్ వారి సహకారంతో రెండు కంప్యూటర్స్ కూడా ఇచ్చారని వారికి టి ఫైబర్ ద్వారా అవకాశం కల్పించిన ఐటీ శాఖ మంత్రి కి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధిలో భాగంగా దాతల సహాయం తీసుకుంటూ పాఠశాలకు ఒక్కటిగా ఏర్పాటు చేస్తూ పాఠశాలను ముందుకు తీసుకుపోతుంటే కొంతమంది ప్రైవేట్ పాఠశాలను ప్రోత్సహించే అగ్రవర్ణాల వారు ఓర్వలేక ఎంఈఓగా తీయించి వేయడం సరికాదని26 జనవరి రోజు పాఠశాలలో అతను హెచ్చంగా మాత్రమే మాట్లాడగలిగాడు ఎంఈఓ గా మాట్లాడలేదు పైగా దాతలను ఉద్దేశించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాల ద్వారా జడ్పీ హెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాల రాష్ట్రంలోనే డిజిటల్ పాఠశాలగా మారిందని అందరు ఈ పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రాదేపద్దాదని పూర్వ విద్యార్థుల ద్వారా ఒక సంస్థ ఏర్పాటు చేసుకోగలిగారు అలాగే సీట్ కంపెనీ ద్వారా పాఠశాలకు సైన్స్ లాబ్ ఏర్పాటు చేయించడానికి గ్రామస్తుల ద్వారా సహకారం తీసుకొని సుమారుగా ఒక లక్ష రూపాయల వ్యయంలో సోషల్ ల్యాబ్ ఏర్పాటు చేసుకోగలిగారు. బహుమతులు ఇప్పించడం జరిగింది. అందరినీ గౌరవించడం జరిగింది చిన్నచిన్న కారణాలు పెద్దగా చేసి ఎంఈఓ గా తొలగించారు వెంటనే ఎంఈఓ ని పదవిలోకి తీసుకోని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందని కరీంనగర్ రీజినల్ నార్కొటిక్ కంట్రోల్ సబ్ ఇన్స్పెక్టర్ జి రమేష్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సినిమాలు, స్నేహితుల ప్రభావంతో విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నపుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తు విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు తెలిపారు. మంచి పుస్తకాలను చదువుకుంటూ విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలపై కలిగే దుష్పరిణామాలపై ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మేధావుల సభకు మేధావులను పంపండి

ప్రజాపక్షం/సుల్తానాబాద్: మేధావుల సభలో మేధావులు ఉంటేనే చట్టాలలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే చట్టాలు వెలుగులోకి వస్తాయని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో కోర్టులో న్యాయవాదులను కలిసి కరీంనగర్,నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల పులి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో బీసీ బిడ్డను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్పొరేట్ వ్యక్తులను కాకుండా సామాన్యులకు అందుబాటులో ఉండే, సామాన్యంగా ఉండే వ్యక్తిని ఆదరించి చట్ట సభలకు మేధావుల సభకు పంపిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్ శ్రీకాంత్ రెడ్డి,తుమ్మ నిశాంత్ ,పొన్నం చంద్రయ్య గౌడ్ ,ఆరెపల్లి సర్వేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్.పరమేశ్వర్ ప్రకటించారు. గత నాలుగేళ్లుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్, మహేందర్‌లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘం బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వేదికగా మెగా జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్‌కుమార్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, పెద్దపల్లి జిల్లా డివైఎస్‌ఓ సురేష్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం బాధ్యులు నందెల్లి మహిపాల్, తుమ్మల రమేష్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మద్ కరీం, సిహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, బసవేణి లక్ష్మణ్, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, గాజుల రాజమల్లు, దూడం రమేష్, పొరుపల్లి వెంకట ఉమాపతి, ముస్తఫా, పొరుపల్లి గుణపతి, అంతటి శంకరయ్య, బిట్ల శ్రీనివాస్, పాక మహేష్, బైరగోని రవీందర్ గౌడ్, కుమార్ కిషోర్, ఎండి యూనిష్ పాషా, బాలసాని రాజ్ కుమార్ గౌడ్, దాసరి ప్రసాద్, గెల్లు మధుకర్ యాదవ్, ఆలేటి సంపత్ కుమార్ తదితరులు అభినందించారు.

# మొక్క జొన్న పంట క్షేత్రం ప్రదర్శన

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం అడ్వాంట కంపెనికి చెందిన పిఎసి741 బ్రాండ్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం యాసంగి రకం పిఎసి 741 గురించి గ్రామంలోని రైతు కోశవేని రాజేంధర్ తన తోటలోని క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్బంగా మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రైతులు తడి పొడి తర్వాత వర్షాకాలంలో , వసంతకాలంలో తమ ఉత్పత్తుల ద్వారా ప్రయోజనం పొందుతారని రైతులకు అవగాహన కల్పించారు. పలువురు గ్రామ సభ్యుల మొక్క జొన్న పంటను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే సీజన్‌లో పిఎసి741 మొక్కజొన్న విత్తనాలను మాత్రమే సాగు చేయాలని రైతులు నిర్ణయించుకున్నారని కంపెనీ ప్రతినిధి సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ టెరిటరీ మేనేజర్ ప్రణీత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అభిలాష్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం పెంబట్ల మహేష్, ఆదర్శ రైతు ముందల రాజకుమార్, రైతులు ప్రభాకర్, రాజన్న, రాజాం, నర్సయ్య, కొమురయ్య, చంద్రమౌళి, రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి జిల్లా నూతన రథసారథికి సన్మానం...



ప్రజాపక్షం/వీర్నపల్లి: భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల మాజీ నాయకులతో కలిసి జిల్లా కౌన్సిల్ మెంబర్ గునుకుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రెడ్డిబోయిన గోపిని గురువారం రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నాలుగు ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా జిల్లా మరియు మండల కేంద్రాలలో ఉన్న కార్యకర్తలు, నాయకులు చిన్నపెద్ద తారతమ్యాలు, వర్గ విభేదాలు లేకుండా అందరు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షులు బొడ మల్లేశం, మాజీ ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ మండల బీజేవైఎం అధ్యక్షులు బూత వినోద్, తౌటు అజయ్, బోడ ప్రవీణ్‌లు ఉన్నారు.

# ప్రసన్న హరికృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి



ప్రజాపక్షం/గంగాధర: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దే ప్రసన్న హరికృష్ణకే మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కన్వీనర్ నల్లాల శ్రీనివాస్ కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బరిలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులలో నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తి కేవలం ప్రసన్న హరికృష్ణ మాత్రమేనన్నారు. విద్యను వ్యాపారం చేసే నాయకులు కావాలో లేక విద్యావేత్తలు కావాలో ఆలోచించాలని కోరారు. ఇప్పటికే ఎంతో మందిని ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రసన్న హరికృష్ణకే దక్కిందన్నారు. ప్రసన్నహరికృష్ణను పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా ఇంచార్జి కల్లెపల్లి రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి, జిల్లా కోశాధికారి ఉల్లెందుల మహేష్, చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జి పిట్ల మనోహర్, మ్యాక సాయి తదితరులున్నారు.

# రైతులకు ఎరువులు, నీళ్లు అందించి రైతంగాన్ని ఆదుకోవాలి



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ విలేఖరుల సమావేశం. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పంటలు వేసిన రైతులకు సకాలంలో ఎరువులు, నీళ్లు ఇవ్వలేక పోవడంతో రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదనీ, మార్పు రావాలి అంటే ఇదేనా మీ మార్పు అని ఏద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో సకాలంలో విత్తనాలు, ఎరువులు, నీళ్లు, కరెంటు అందజేశామని గుర్తు చేశారు. జగిత్యాల సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ పొరపాటున కాంగ్రెస్ కు ఓట్ వేస్తె గోసపడుతమని చెప్పారు. ఇప్పుడు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వడంలేదు, ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల పంట ఎండిపోవడంతో రైతు బాధను చూసామని, జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి, తాటిపెల్లి లో తూములు ధ్వంసం కావడంతో నీళ్ల రాక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, సింగిల్ విండో చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, గంగారెడ్డి, కల్లూరి హరీష్, ఆదిరెడ్డి, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/బీర్‌పూర్: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో రైస్ మిల్ వద్ద నేడు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ ఎంపిపి మాసర్తి రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నర్సరీని సందర్శించిన డిఆర్‌డిఒ పిడి రఘువరన్



ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయితీ పరిధిలో గల నర్సరీని ,కంపోస్టు షెడ్ ను గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ సందర్శించి మొక్కల పెంపకం తీరును నర్సరీల అభివృద్ధిని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని,నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవికాలం దృశ్య ఉదయం ,సాయంత్రం క్రమం తప్పకుండా మొక్కలకు నీరును అందించాలన్నారు .తదుపరి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో గల సోలార్ ప్లాంట్ ను సందర్శించి ,మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ శక్తి గల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రము ఏర్పాటు చేస్తే ఎలా ఉంటది అని వాటి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి చరణ్ దాస్ ,ఎంపీడీవో రామ్ రెడ్డి ,ఏపీవో వేణు ,టెక్నికల్ అసిస్టెంట్ గంగరాధ,పంచాయతీ కార్యదర్శి శేఖర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి

ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి ఎంపిడివో వోదెల రామకృష్ణ పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

ప్రజాపక్షం/రామడుగు: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురాం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసే జాబ్ క్యాలెండర్ గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుపురం వెంకటేష్ గౌడ్, మామిడి దిలీప్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మామిడి రాజశేఖర్, రమేష్ తదితరులున్నారు.

# విద్యార్థినులకు మలబార్ గోల్డ్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ గోల్డ్ స్కాలర్‌షిప్ వారి సౌజన్యంతో 20 మంది బాలికలకు రూ.1,62,000లు విలువైన చెక్కులను డిఈవో జగన్మోహన్‌రెడ్డి, ఎంపిడివో దమ్మని రాము, కళాశాల ప్రిన్సిపాల్ సత్యానారాంజనేయ, మలబార్ గోల్డ్ ట్రస్ట్ టీం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థినిలు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని, దేశ వ్యాప్తంగా బాలికలకు, మహిళా సాధికారతకు మలబారు గోల్డ్‌వారి సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ పివో ఎల్.సురేష్, ఏజివిఎస్ పి.గోపాల్, జె.ఇందూర, పి.ఇందిరా, రాజు, రాజమహేందర్‌రెడ్డి, మహేశ్వర్, రాధాకృష్ణ, రాజు, దీపారాణి, మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు విక్కీ, శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి




ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి: తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలో పోలీసులు డ్రంకన్‌డ్రైవ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పలు ద్విచక్రవాహనాలు, మోటర్ వాహనాలను తనిఖీలు చేశారు. ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు మద్యం సేవించారని తెలగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ అధ్వర్యంతో విస్తృతంగా తనిఖీలు చేసి ప్రతి వాహనదారుడు హెల్మెట్, కారు డ్రైవర్ సీటు బెల్టు ధరించాలని సూచించారు. లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్లు సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక పట్టివేత

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట గ్రామాలలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక దంపును పట్టుకున్నట్లు ఎమ్మార్వో వీర్ సింగ్ గురువారం తెలిపారు. వివి రావుపేట గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో ఇసుక అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం మేరకు తనిఖీ చేయగా 15 ట్రిప్పుల ఇసుక దంపు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. ఇసుక రీచ్ ల నుండే పర్మిషన్లు తీసుకుని తరలించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేసినా నిల్వ చేసినా పట్టుకుని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆర్ఐ సురేష్, సిబ్బంది ఉన్నారు.

## సన్న రకం వరికి బోనస్ ఇవ్వాలని రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/ దండేపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇంకా అందలేదని ఆరోపిస్తూ మండలంలోని చింతపల్లి, కొర్విచెల్మ, ముత్యంపేట, కన్నేపల్లి, తానిమడుగు, నెల్కి వెంకటాపూర్ గ్రామాల రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేసిన రైతులు, తాము ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్నరకం వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇప్పటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి బోనస్ చెల్లించాలి, లేదంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రవి ప్రసాద్ సేవలు వెలకట్టలేనివి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** ఈ నెల 28న పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) డి. రవి ప్రసాద్ సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎం. శ్రీనివాస్, ఇతర అధికారులు రవి ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జిఎం ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, రవి ప్రసాద్ సింగరేణిలో వివిధ హోదాల్లో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని, పదవీ విరమణ అనంతరం జీవితం ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్. సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) మురళీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎవి రెడ్డి, డిజిఎం (పర్సనల్) పి. అరవింద రావు, డిజిఎం (ఐఇడి) కె. చిరంజీవులు, ఆర్.కె 5,6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, శ్రీరాంపూర్ గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్లు, డిప్యూటి సిఎంఒ డాక్టర్ పి. రమేష్ బాబు, డిజిఎం (ఏరియా స్టోర్స్) మల్లయ్య, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు : ఎంపివో

**ప్రజాపక్షం/మామడ :** వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి మంజులాపురం గంగాసాగర్ రెడ్డి అన్నారు.గురువారం నల్దుర్తి పంచాయతీ అనుబంధ గ్రామం వెంకటాపూర్ తండాలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా చేతి పంపుల మరమ్మతు పనులను పరిశీలించారు.అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఇందులో పంచాయతీ కార్యదర్శి రాములు ఉన్నారు.

# వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ల భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/ మందమర్రి :** సింగరేణి బెల్లంపల్లి రీజియన్ లోని వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్లకు పని ప్రదేశాల్లో భద్రత అవసరంపై అవగాహన కల్పించేందుకు కార్పొరేట్ అంతర్గత భద్రత విభాగం ఆధ్వర్యంలో మందమర్రి ఎల్లంద్ క్లబ్‌లో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, జిఎం జి. దేవేందర్ అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన విశ్వనాథ్ బెహరా (డిఎంఎస్ ఎలక్ట్రికల్, ఎస్‌సి జోన్, హైదరాబాద్) మాట్లాడుతూ సురక్షితంగా పని చేయడం ఉద్యోగుల బాధ్యత అని, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని సూచించారు. డైరెక్టర్ పిపి కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురక్షితంగా పని చేస్తూ, ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం (సేఫ్టీ) రఘు కుమార్, శ్రీరాంపూర్ జిఎం ఎం. శ్రీనివాస్, బెల్లంపల్లి జిఎం ఎం. నరేందర్, ఏఐటియుసి ప్రెసిడెంట్, డిడిఎంఎస్ మైనింగ్ అధికారి కె. ప్రేమ్ కుమార్, డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, ఏరియా సేఫ్టీ అధికారి రవీందర్‌తో సహా వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్లు, గుర్తింపు సంఘం నాయకులు, సురక్షిత భద్రతాధికారులు పాల్గొన్నారు.



# నేడు పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార సమావేశం

**ప్రజాపక్షం/మందమర్రి :** కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార సమావేశం ఈ నెల 21న (శుక్రవారం) సాయంత్రం 5 గంటలకు చెన్నూరు లోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నారని, ఈ సమావేశానికి చెన్నూరు ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు, ఎంపి వంశికృష్ణ, ఎంఎల్‌సి అభ్యర్థి ఆల్ఫోన్స్ నరేందర్ రెడ్డి హాజరవుతున్నారు కానున్నారని మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, బూత్ ఇంచార్జీలు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రతి బూత్ ఇంచార్జి పట్టభద్రులను సమావేశానికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** మంచిర్యాల జిల్లా ఐసిడిఎస్ లక్షెట్టిపేట ప్రాజెక్టు పరిధిలోని లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాలకు చెందిన అర్హులైన దివ్యాంగుల కోసం గురువారం లక్షెట్టిపేట మార్కెట్ యార్డులోని రైతు వేదికలో సహాయ సాధనాల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 440 మంది దివ్యాంగులు పాల్గొనగా అలిన్ కో వారి సహకారంతో ఉపకరణాల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాఫ్ ఖాన్, సమగ్ర బాల వికాస ప్రాజెక్టు అధికారి రేష్మ, ఆయా మండలాల మండల అభివృద్ధి కార్యనిర్వహణ అధికారి, సమగ్ర బాల వికాస పర్యవేక్షకులు, మండల పథకాల అధికారులు, పట్టణ కమిషనర్, సమగ్ర బాల వికాస శాఖ, సమగ్ర శిశు సంరక్షణ సంస్థ, జిల్లా మహిళా అభివృద్ధి శాఖ, సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను అందజేస్తామని అధికారులు తెలిపారు.



# విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం: ఎంఇఒ అంజయ్య

**ప్రజాపక్షం/తిర్యాని :** విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమైనదని తిర్యాని మండల విద్యాధికారి కె. అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గురువారం టియుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా చదివి, అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ పి. రాజేందర్ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షలకు సరిగ్గా సిద్ధం కావడం, ప్రణాళికబద్ధంగా చదివే విధానం, భయాందోళనలకు గురికాకుండా మంచి మార్కులు సాధించేందుకు పాటించాల్సిన మెలకువలు, గణిత సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే చిట్కాలు తదితర అంశాలను ఆయన వివరించారు. పట్టుదల, ప్రణాళికబద్ధమైన అధ్యయనంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలక మెట్టుగా నిలుస్తుందని, అందులో అత్యధిక శాతంతో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తిర్యాని, గిన్నెధరి ఆశ్రమ పాఠశాలలు, గురుకులం, జడ్‌పిఎస్ పాఠశాలల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు శంకర్, కృష్ణారావు, షేకు, టియుటిఎఫ్ నాయకులు జనార్ధన్, ప్రవీణ్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహం, ఫోక్సో చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్,చైల్డ్ హెల్ప్ 1098,పొక్సో చట్టలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.అదే విధంగా భారతదేశాన్ని బాల్య విహహ ముక్తభారత్ గా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల,మాట్లాడుతూ చిన్న పిల్లల పెళ్లిల వల్ల జరిగే అనర్థాల గురించి,పిల్లల లో గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిపియు ఎన్ఐసి వినోద్,సోషల్ వర్కర్ రవి కాంత్,అంగన్వాడీ టీచర్స్,స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# లారీ, కారు ఢీ.., మహిళ మృతి

**ప్రజాపక్షం/ హాజీపూర్:** మంచిర్యాల జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహిళ మరణించింది. హాజీపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులో ఎన్‌హెచ్63 రహదారి పై గురువారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల నుంచి లక్సెట్టిపేట వైపు వెళ్తున్న హెచ్ఆర్ 73 బి 8621 నంబరు గల లారీ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ టిజి 19 3542 నంబరు గల కారును ఎదురుగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న భీమిని మండలానికి చెందిన మహిళ తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మరణించింది. కారులో ప్రయాణిస్తున్న మరికొంత మంది వ్యక్తులకు గాయాలు కాగా, వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు కర్రే రాజేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# జైపూర్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లు బిజెపి వైపు

**ప్రజాపక్షం/జైపూర్ :** ఆదిలాబాద్‌నిజామాబాద్‌కరీంనగర్‌మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికలు ఈనెల 27న జరుగనున్నాయి. జైపూర్ మండలంలో సుమారుగా 1100 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, ప్రధానంగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వేముల నరేందర్ రెడ్డిల మధ్య గట్టి పోటీ నెలకొంది. అయితే, మండలంలోని ఓటర్లు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం ఊపందుకుంది. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో హిందుత్వం బలపడుతోందనే నమ్మకం, బిజెపి ప్రభుత్వ పరిపాలనపై విశ్వాసం గ్రామీణ యువతలో పెరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీని ఫలితంగా జైపూర్ మండలంలో బిజెపి అధ్యక్షుడు, నర్వ మాజీ సర్పంచ్ దూట రాజ్ కుమార్ గట్టి ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించుకుని, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ బిజెపి అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇటీవల బిజెపి జాతీయ జనరల్ సెక్రటరీ బండి సంజయ్ మంచిర్యాల పర్యటన సందర్భంగా ఇందారం గ్రామంలో బిజెపి నాయకులతో సమావేశమయ్యారు. మండల, జిల్లా నాయకులతో సమన్వయం చేస్తూ, ప్రచార వ్యూహాలను అమలు చేస్తున్నారు. తన చాకచక్యంతో గ్రామాల వారీగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఓటర్లను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నంలో దూట రాజ్ కుమార్ ముందంజలో ఉన్నారు. కాంగ్రెస్ విషయానికొస్తే, మండలంలోని ఆ పార్టీ నాయకులు ఇప్పటివరకు ప్రచారంలో నిశ్శబ్దంగా ఉన్నారు. గ్రూపు విభేదాలు తీవ్రంగా ఉండటంతో ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం తక్కువగా ఉండిపోయింది. కాంగ్రెస్ అభిమానులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు పార్టీ నేతల నిష్క్రియతతో నిరుత్సాహానికి లోనవుతున్నారు. ఇప్పటికైనా నాయకులు గ్రూపు భేదాలను పక్కనపెట్టి, గట్టి ప్రచారం చేపట్టాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా జైపూర్ మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రస్తుత రాజకీయ పరిణామాలు సూచిస్తున్నాయి.

# మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తహీనత, తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సహాయపడే ఉద్దేశంతో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. అబ్దుల్ అజీజ్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించగా, 70 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తవక్కల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జన్మదినాన్ని సేవా దినంగా జరుపుకోవాలని, సమాజ సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామర్తి గోపికి సన్మానం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో నిజామాబాద్‌కు చెందిన యువనాయకులు మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపిని నూతనంగా ఎన్నుకోబడ్డ రాష్ట్ర నూతన అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌కు రామర్తి గోపి ఎంతో సేవ చేశారని రానున్న కాలంలో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కీ ఉన్నారు.

## గురుకులాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో..



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండల కేంద్రంలోని గురువారం మినీ గురుకుల పాఠశాలను యంపిడిఓ తనిఖీ చేశారు. మధ్యాహ్నం పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మామడ ఎంపీడీవో వెల్మ సుశీల్ రెడ్డి అన్నారు.పాఠశాల రికార్డులు,విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులు,వార్డెనుకు పలు సూచనలు చేశారు.అయనతో పాటు పంచాయతీ కార్యదర్శి మహేందర్,ఉపాధ్యాయులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తాళ్లగురజాల ఎస్ఐ రమేష్ సీజ్ చేసినట్లు తెలిపారు. గుండ్ల సోమారం గ్రామానికి చెందిన దుగుట కుమార్, తైదల విశ్వనాథ్ అనే వ్యక్తులు, గ్రామ శివారు లోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తీసి ట్రాక్టర్లలో నింపుకుని పెరకపల్లిలో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమై ఆ ట్రాక్టర్లను అడ్డుకుని సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.


## భారతదేశంలో వ్యవస్థాపకత అభివృద్ధి,ఉపాధి అవకాశాలపై ట్రిపుల్ ఐటీలో చర్చ...





**ప్రజాపక్షం/బాసర :** ఆర్జీయూకేటీలో మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారతదేశంలో వ్యవస్థాపకత అభివృద్ధి,ఉపాధి అవకాశాలు అనే అంశంపై ప్రొఫెసర్ ఇ.మురళీ దర్శన్,ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డి) ద్వారా ఆలోచింపజేసే సెషన్‌ను నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రారంభ ఉపన్యాసం చేశారు.ఈ సెషన్ విద్యార్థులను వ్యవస్థాపక పెంచర్లు,ఉపాధి మార్గాలను అన్వేషించడానికి ప్రేరేపించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు.భారతదేశంలోని ప్రస్తుత వ్యవస్థాపక వ్యవస్థపై ప్రొఫెసర్ మురళీ దర్శన్ విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు.ఉపాధి అవకాశాలు,సవాళ్లను హైలైట్ చేశారు.వ్యవస్థాపకత,ఆవిష్కరణల స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు తమ నూతన ఆలోచనలకు తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రణాళికలను వివరించారు.విశ్వవిద్యాలయం విద్యార్థులలో వ్యవస్థాపకత,నైపుణ్య అభిరుచులు,ఆసక్తులను అన్వేషించడానికి వేదికలను అందిస్తోంది.ఈ ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులు ప్రశ్నలు అడగడానికి చర్యలలో పాల్గొనడానికి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ డీన్ డాక్టర్ విట్టల్,హెచ్ ఓ.డి.డాక్టర్ నాగసాయి,స్వప్నిల్,స్వాతి,శ్రీవిద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని కలిసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నీ వారి నివాసం లో కలిసి ఎస్సీ వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయం పై అసెంబ్లీ లో చర్చ చేయాలని కోరడం జరిగింది దానికి సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కోప్పుల రమేష్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులో 2011 జనాభా లెక్కల ప్రకారం వరీకరణ చేయడాన్ని మాల ఉపకులాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం వెంటనే ప్రస్తుత ఎంపరికల్ డేటా తీసి దాని ప్రకారం సుప్రీం కోర్టు చెప్పిన విధంగా ముందుకు వెళ్ళాలి అని అన్నారు.జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోక పోతే కాంగ్రెస్ పార్టీ నీ బొంద పెడతామని హెచ్చరించారు.ఉమ్మడి అదిలాబాద్ మాల సంఘం నాయకులు బెర దేవన్న,ముల్కల రాజేశ్వర్, పాశం రాఘవేందర్,మేదరి స్వామి,సింగరి అశోక్, నిర్మల్ జిల్లా కన్వీనర్ కంటోళ్ళ వెంకట స్వామి, కో కన్వీనర్లు బొడ్డు లక్ష్మ ణ్,ఆకుల రమేష్,పులి అశోక్,కాంతం మురళీధర్,పురుషోత్తం,దేవాల మధు, మధస్తు భీమేశ్,శ్రీనివాస్,సాయనున్న, నర్సన్న, రాజలింగం, సంపత్, రాజు, వినోద్,నవీన్,సుదీర్ తదితరులున్నారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఉమ్మడి అదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రులుటీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రాంత ఇన్చార్జి సునీల్ బన్సల్,రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌లు,బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.అనంతరం రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల పై ఉమ్మడి జిల్లాల ప్రభారీలకు,కన్వీనర్ లకు దిశా నిర్దేశం చేసారు.అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా విచ్చేసిన సునీల్ బన్సల్,చంద్రశేఖర్,అలాగే కార్యక్రమానికి హాజరైన నాయకులు రామచంద్ర రెడ్డి,ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,ఎంపీ నగేష్,ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను శాలువాతో సత్కరించి జ్ఞాపిక ను అందజేసారు.ఈ కార్యక్రమంలోఎంపి గోడం నగేష్,ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్,పాల్వాయి హరీష్, మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,రాంచంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షుడు,బీజేపీ నాయకులు ఇన్చార్జిలు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన మల్లెత్తుల మహేష్ ఇటీవలజరిగిన రోడ్డు ప్రమాదంలో ,గాయపడి కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మహేష్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మహేష్ కుటుంబానికి అందజేశారు .అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు .భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,సత్యనారాయణ గౌడ్ ,గురిజాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6వ టౌన్‌లో ఇసుక టిప్పర్‌ను పట్టించిన స్థానికులు

### ఫిర్యాదును పట్టించుకోకపోవటంతో డయల్ 100కు ఫిర్యాదు

### ఇన్‌చార్జి సీపీ సీరియస్‌గా పరిగణించిన

### పట్టించుకోని పోలీసులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో దర్జాగా ఇసుక దందా కొనసాగుతుంది. పోలీసులు, అధికార పార్టీ నాయకులు అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలం



మంజీరా నది పరివాహక గ్రామాలైన హున్సా, మ ందార్నల నుండి జిల్లా కేంద్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా టిప్పర్లపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవటంతో డయల్ 100కు ఫిర్యాదు చేసే పరిస్థితి ఏర్పడ్డది. డయల్ 100కు ఫిర్యాదు చేయటంతో స్పందించిక పోలీసులు సారంగాపూర్ వద్ద ఆరవ టౌన్ పోలీసులు ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నారు. అక్రమ ఇసుక దందాపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించటం భారీగా మాముళ్లు ముడుతున్నాయన్న విమర్శలు వెలువడుతున్నాయి. అధికార పార్టీ నేత అండదండలుండంతో పోలీసులు వెనుకడుగు వేస్తున్నారని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతో జిల్లా న్యాయవాదుల సంబురాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో జిల్లా లీగల్ సెల్ న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కోర్టు చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పిఎం మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవుతున్న తీరుకు స్పందించిన ప్రజలు బీజేపీకిఅధికారం అప్పగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీ నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయన్నారు. దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు అండదండలు అందించిన ప్రజలకు జగన్ అభివాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు విఘ్నేష్, మానిక్‌రాజ్, రవి, వసంత్‌రావు, శ్రీకాంత్, సతీష్, అంజలి, జయప్రకాష్, రాజు, కిషన్‌రావు, విక్రమ్, మహ్మద్ ఖాసీం, కిరణ్ పాల్గొన్నారు.

## తప్పుడు అఫిడవిట్ తో పోలీస్ వెరిఫికేషన్ దరఖాస్తు : వ్యక్తి అరెస్ట్




**ప్రజాపక్షం/కాసిపేట :** తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పొందేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కాసిపేట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాసిపేట మండలం, స్టేషన్ పెద్దనపల్లి గ్రామానికి చెందిన కోవెల శ్రావణ్ అనే వ్యక్తి తనపై ఎలాంటి కేసులు లేవని అఫిడవిట్ సమర్పించి పోలీస్ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తును అనుసరించి పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు దర్యాప్తు నిర్వహించగా, అతనిపై చెక్ బౌన్స్ కేసు నమోదై ఉన్నట్లు వెల్లడైంది. దీంతో ఈ విషయంలో కాసిపేట పోలీసులకు సూచనలు అందించగా, వారు వెంటనే చర్య తీసుకొని శ్రావణ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తప్పుడు ధృవపత్రాలను చూపించి సర్టిఫికెట్ పొందేందుకు ప్రయత్నించే ఎవరైనా కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం పెంబి మండలం రాయదరిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన 6 నివాస గృహాలకు అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు.ప్రమాద బాధితులకు భోజనం,రాత్రి బస ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ ఘటన సంబంధించి పూర్తి వివరాలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని,బాధితులకు ఆర్థిక సహాయం,పునరావాసం,నూతన ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు ఆందోళన చెందవద్దని,అందరం అండగా ఉంటామని కలెక్టర్ తెలిపారు.

## గోవింద్ పన్సారే 10వ వర్ధంతి

### సిపిఐ ఘన నివాళి

ప్రజాపక్షం/నస్పూర్ : నస్పూర్ పట్టణంలో హేతువాది, కమ్యూనిస్టు నాయకుడు గోవింద్ పన్సారే 10వ



వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు గునిగంటి నరసింగరావు, హరీష్, పాదం శ్రీధర్, చల్లూరి కిష్టయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మంచిర్యాల : కార్మిక నాయకుడు, హేతువాది గోవింద్ పన్సారే 10వ వర్ధంతిని మంచిర్యాలలో నిర్వహించారు.



ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, మాడిశెట్టి సత్యనారాయణ, కీర్తి రాజు, విశ్వం, వెన్న మొండి, బీర్పూర్ సత్తన్న, మాడిశెట్టి సురేష్, ముప్పిడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పేరుకుపోయిన మట్టి తొలగింపు.. ప్రజల్లో హర్షం

ప్రజాపక్షం/సిర్పూర్ టి : సిర్పూర్ టి మండలంలో మెయిన్ రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం శుభ్రం చేశారు. ఈ చర్యతో రహదారి సుగమమై, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయి. కొంతకాలంగా రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటుండగా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఎంపిడిఒ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి తక్షణమే చర్యలు చేపట్టి, సిబ్బందిని రంగంలోకి దింపారు. యుద్ధప్రాతిపదికన మట్టిని తొలగించడంతో రహదారి మళ్లీ చక్కబడింది. సమస్యపై అధికారుల సకాల స్పందనతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# తాండూర్‌లో అక్రమ మట్టి రవాణాపై చర్యలు

ప్రజాపక్షం/ తాండూర్ : తాండూర్ మండలంలోని రేచిని గ్రామ శివారులో ప్రభుత్వ భూమి నుంచి అనుమతి లేకుండా మట్టిని తవ్వి రవాణా చేస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులు గురువారం పట్టుకున్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) ఎండి అజాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో ఒక జెసిబి, ఐదు ట్రాక్టర్లు సీజ్ చేసి తాండూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు స్పందించి, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆదేశాల మేరకు చెరువు భూమిని పరిశీలించారు. అక్కడ జెసిబి సహాయంతో మట్టిని తవ్వుతూ, ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నట్లు గుర్తించి, వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమి నుంచి అనుమతి లేకుండా మట్టిని తవ్వడం చట్టబద్ధం కాదని, ఇలాంటి చర్యలు భూగర్భజలాల నిల్వలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అధికారులు హెచ్చరించారు. మట్టిని తవ్వడానికి, రవాణా చేయడానికి రెవెన్యూ, భూగర్భ శాఖల



అనుమతులు తప్పనిసరిగా అవసరమని, అక్రమంగా మట్టి రవాణా చేసే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గ్రామస్తులు చెరువుల భూముల నుంచి మట్టి తీస్తే భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రతరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు పోలీసులతో సమన్వయం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

# లోక్ అదాలత్‌తో కక్షిదారులకు అదనపు లాభాలు

### జిల్లా న్యాయమూర్తి ఎం.వి.రమేష్



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్: లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంతో కక్షిదారులకు అదనపు లాభాలు కలుగుతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి ఎంవి రమేష్ అన్నారు. మార్చి 8వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, అడ్వకేట్లతో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి తో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించే లోక్ అదాలత్ ఈ సంవత్సరంలో మొట్టమొదటి లోక్ అదాలత్ అన్నారు. 5000 కేసుల పరిష్కారం లక్ష్యంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు లాభాలు కలుగుతాయన్నారు. గ్రామాల్లో పంచాయతీలతో పరిష్కరించుకునే సమస్యలకు ఎటువంటి చట్టబద్ధత ఉండదని, గడువుకాలం, బైండింగ్ చేసే అవకాశం ఉండదని లోక్ అదాలత్ తో అవన్నీ కలిగే అవకాశం ఉంటుందన్నారు. క్రిమినల్ కేసులను కూడా కాంపౌండ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి న్యాయ సహాయం అందించడానికి ప్రత్యేకంగా జిల్లా కోర్టుతోపాటు సీనియర్ సివిల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో ఒక్కొక్కరిని అడ్వకేట్లుగా నియమించిందని పేద ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికోసం జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం దిశగా పోలీసులు అడ్వకేట్లు కృషి చేయడంతో పాటు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 24 నుండి మార్చి 8 వరకు ముందస్తు లోక్ అదాలత్ లో భాగంగా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు అడ్వకేట్లు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకనవుతా...

### ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి




ప్రజాపక్షం / బాన్సువాడ : పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై మండలిలో ప్రశ్నించే గొంతుకను అవుతానని బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని వాసవి, కాకతీయ, ప్రయివేటు పాఠశాలలతో పాటు ఠాగూర్ కళాశాలలో పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద అందిస్తానన్న బకాయి డబ్బులు ఇచ్చిన తర్వాతే కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడగాలన్నారు. ఎన్నికలకు ముందు అమలు కాని హామీలు ఇచ్చి హామీలను విస్మరించే నైజం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని పెంచుకునేందుకు ఒక్కో రాష్ట్రంలో గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మలేదని, అభివృద్ధి చేసే పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రయివేటు విద్యాసంస్థలు నడుపుతూ ఏనాడైనా ప్రయివేటు కళాశాలల సమస్యలపై ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలపై ఏనాడైనా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కడతానని చెప్పారని, తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుండి తన వేతనాన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విరాళమందిస్తానన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, మాజీ ఎంపి బిబి పాటిల్, రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, పెద్దోల్ల గంగారెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, బాపురెడ్డి, మోహన్ రెడ్డి, నాయకులు చిదుర సాయిలు, లక్ష్మీనారాయణ, శంకర గౌడ్, కోణాల గంగారెడ్డి, సాయికిరణ్, పార్టీ మండలాల అధ్యక్షులు ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు, హరికృష్ణ, శంకర్, విఠల్, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/బీర్పూర్: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో రైస్‌మిల్ వద్ద నేడు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ ఎంపిపి మాసర్తి రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళా సాధికారతపై ఫిబ్రవరి 24 నుండి 28 వరకు వారోత్సవాలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత,మహిళా సాధికరతపై ఫిబ్రవరి 24 నుండి 28 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక,పొదుపు నష్ట నివారణ చర్యలు,ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం,గృహ రుణాలు,ఉద్యోగినులకు,స్వయం ఉపాధి పొందాలనే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాల,ట్రాన్స్ ఉమెన్,దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఫిబ్రవరి 25న జిల్లా కేంద్రంలో 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో మహిళా సంఘాలతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపిన 13 మందికి కోర్టు సామాజిక సేవ శిక్ష



ప్రజాపక్షం/మందమర్రి : మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి ఫస్ట్ అడిషనల్ జెఎఫ్‌సిఎం కోర్టు రెండు రోజులపాటు సామాజిక సేవ శిక్ష విధించింది. మంచిర్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుభ్రతా పనులు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల మందమర్రి పట్టణంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మందిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపర్చగా విచారణ చేపట్టిన న్యాయమూర్తి మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని, ఇది తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. కేవలం జరిమానాలతో ఈ తరహా ఘటనలను అరికట్టడం సాధ్యం కాదని, అందుకే నేరస్తులకు సామాజిక సేవ శిక్ష విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, రోడ్డుప్రమాదాలను నివారించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను గౌరవించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జీవితాలు ధ్వంసమవుతాయని హెచ్చరించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవం

ప్రజాపక్షం/మంచిర్యాల : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడా పోటీలు (ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్) గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ జోబిన్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపే విధంగా మ్యూజికల్ చైర్స్, బెలూన్ బ్లాస్టింగ్, రీక్రియేషన్ గేమ్స్, లాంటి ఆటలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భరత్, ఎజిఎం అరవింద్ రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్లు, పాఠశాల ఇంచార్జీలు, పరిపాలనా అధికారి నాగేశ్వరరావు, శారీరక విద్యా ఉపాధ్యాయులు రాజేందర్, రఘు కుమార్, అక్షయ్ కుమార్, అనూష, రాఖీ, మనీషా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి సంఘం రాష్ట్రంలో బలమైనది

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్రంలోనే ఆర్ఎంపి పిఎంపి బలమైన సంఘమని ఆర్ఎంపి పిఎంపి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల ఆర్ఎంపి పిఎంపి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కల్వచర్ల రమేష్,ప్రధాన కార్యదర్శి మోరె సతీష్,కోశాధికారి కీర్తి శంకర్,ఉపాధ్యక్షుడునేరెళ్ల శ్రీనివాస్,రాజ,అధికార ప్రతినిధి ముబీన్ ఖాన్,గౌరవ అధ్యక్షుడు బిఆర్ చారి,ముఖ్య సలహాదారు ఆకుల రాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ మాట్లాడుతూ పల్లెల్లో గ్రామీణ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లవద్దని పరిమితికి మించి వైద్యం చేయవద్దని అన్నారు.అందరూ ఐక్యంగా ఉంటూ యూనియన్ నియమ ఇబందనలు పాటిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. మండల కేంద్రాల్లో సంఘం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి,నలిచిపోయిన పారా మెడికల్ శిక్షణ తరగతులు,పునప్రారంభానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు లను కలిసామని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్ల రాజు,ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,దొడ్ల అశోక్ వివిధ గ్రామాల వైద్యులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో గురువారం షేర్ ఎన్జీవో జస్ట్ రైడ్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ టీ.శిరీష మాట్లాడుతూ, మైనర్ బాలికలకు వివాహం చేసినట్లయితే రూపాయలు ఒక లక్ష జరిమానా తో పాటు రెండేళ్లు జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అనంతరం యాంటీ వుమెన్ ట్రాఫిక్ (ఏ.హెచ్.టి.యూ) ఎస్ఐ ఫిలిప్ రాజు మాట్లాడుతూ, పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ట్రాఫికింగ్ కి గురికా వద్దని అన్నారు. పిల్లల పైన జరిగే అఘాయిత్యాలు అనేవి 90 తెలిసిన వారి ద్వారానే జరుగుతుంది అన్నారు. పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లైంగికంగా వేధింపులకు గురి చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని ఇది 24/7 పనిచేస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలతో బాల్యవివాహాలకు వ్యతిరేకముగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే పిల్లలపై జరిగే అఘాయిత్యాల గురించి వివరించిన డిపార్ట్మెంట్ వారికి స్కూల్ ప్రిన్సిపల్ సరిత కృతజ్ఞతలు తెలిపారు. షేర్ ప్రతినిధులు ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ జన్ను ప్రభాకర్, ప్రశాంతి, గాయత్రి పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గూడూరు:**గూడూరు మండల కేంద్రంలోని సనాతన శివాలమ ప్రాంగణంలో మహాశివరాత్రి ఉత్సవాల వాల్ పోస్టర్ ను గూడూరు మాజీ ఎంపిపి నూనవత్ రమేష్నాయక్ ఆవిష్కరించారు. కన్నబోయిన వెంకన్న, ఏదుల ఆదినారాయణ, హేచ్ శివ,సనాతన శివాలయం కమిటి సభ్యులు శేఖర్ కందికోండ శ్రీనువాస్, బుర్ర శ్రీనువాస్, సూరయ్య,ధరవత్ రమేష్ పాల్గోన్నారు.

## మిర్చి తోటలో సినీ తారల బొమ్మలు!

**ప్రజాపక్షం/గూడూరు:** మిర్చి తోటలలో పక్షులు జంతువులు రాకుండా దిష్టి బొమ్మలను రైతులు పెట్టడం చూసుంటాం అయితే మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం కేంద్రంలోని కలకత్తా తండాలో వాంకుడోత్ కటార్ సింగ్ అనే రైతు వినూత్నంగా ఆలోచించి సినీ తారల ఫోటోలను ప్లెక్సీలుగా చేసి మిర్చి గోట మద్యలో పెట్టడంతో పక్షులు బోమ్మను చూసి భయపడి పారిపోతున్నాయి, కాగా కటార్సింగ్ ఐడియా చూసి తాము కూడా ఇలాంటిది ఒకటి చేస్తే పంటను పక్షుల నుండి రక్షించు కోవచ్చని ఆలోచిస్తున్నారు.

## పోలీస్ కానిస్టేబుల్కు ఎస్పి రివార్డ్

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ళు రాజేష్, అమృత లకు జీల్లా ఎస్పి సుదీర్ రామ్నాథ్ కేకన్ రివార్డులను అందజేయడం జరిగింది.నిజాయితీగా ఉద్యోగం చేస్తూ డిపా ర్టమెంటుకు మంచి పేరు తెస్తే ఇలాంటి రివార్డులు మరెన్నో వస్తాయని అన్నారు.



## వ్యక్తిగతంగా దూషిస్తే చూస్తూ ఊరుకోం

**ప్రజాపక్షం/టేకుమట్ల :** కాంగ్రెస్ మండల నాయకులు మండల యువజన నాయకులు వ్యక్తిగతంగా బిఆర్ఎస్ పార్టీపై వ్యక్తులపై మాట్లాడితే ఖబర్దార్ బిడ్డ అని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు ఎండి అక్రమ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యువజన బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పద్ధతి విలువలు సంస్కారం లేని వ్యక్తి మీ మండల పార్టీ అధ్యక్షుడు అని అతని నాయకత్వంలో మీరు నాయకులు అయ్యారని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలి అన్నారు. మండల ప్రజలకు మీ నాయకుడు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకుల పై వ్యక్తిగత విమర్శలు చేయడానికి సిగ్గుపడాలని అన్నారు. రాజకీయాలు చేస్తే ఉన్నతంగా ఉండాలి కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. మా నాయకులను విమర్శించే స్థాయి మీకు లేదని మళ్లీ ఇలాంటి విమర్శలు చేస్తే ప్రతి విమర్శలకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో అసహనం పెరిగిందని చెప్పారు. ఒక్క హామీ నిక్కర్సగా నెరవేర్చింది లేదు కానీ ఏదో చేస్తారని ప్రజలు నమ్మితే నట్టేట ముంచింది మీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇస్తే ప్రజలకు సేవ చేయాలి తప్ప ప్రజా సమస్యలపై స్పందించి పోరాటం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకుల పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రెడ్డి రాజుల రాజు, బొండ్ల ప్రభాకర్, బందెల శ్రావణ్, గోల్లపల్లి జగదీష్ గౌడ్, సట్ల శ్రీధర్, శ్రీపతి అజయ్ పాల్గొన్నారు.



## తునికాకు సేకరణకు ప్రూనింగ్ పనులను చేపట్టాలి

**ప్రజాప్రక్షం /గూడూరు:** తెలంగాణ రాష్ట్రంలో తునికాకు టెండర్లు పూర్తి చేసి తక్షణమే తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలని అఖిల భారత కార్మికుల సంఘూల కేంద్రం డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఏజేన్సీ ప్రాంతాల్లో గిరిజన గిరిజనేతర పెదలకు తునికాకు సేకరణ రెండవ ప్రధాన పంటగా ఉంటుందని సమాఖ్య ఎంసిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య అన్నారు.అలాంటి తునికాకు టెండర్ల ప్రక్రియ ఫారెస్ట్ డెవలప్మెంట్ కోర్పోరేషన్ ద్వారా టెండర్లను పిలిచి పూర్తయిన వెంటనే తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో పెదలకు ఉపాది కల్పిస్తున్న తునికాకు సేకరన పనులు ప్రతి సంవత్సరం జనవరి నెల ఆఖరి నాటికి టెండర్ల ప్రక్రియను ఆటవీ శాఖ పూర్తి చేసేదని ఈ సంవత్సరం చాలా జాప్మం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తిం చేశారు.ఇప్పటికైన టండర్ పనులు పూర్తి చేయాలన్నారు.ఇప్పటికే సీజన్ మించి పోంతుదని తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనులు ఆందోళన చెందున్నారని పానుగంటి నర్సయ్య తెలిపారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ డెవలప్మెంట్ కోర్పోరేషన్ ద్వారా ప్రక్రి ఫ్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో దాదాపు 14 జీల్లాలో తునికాకు సేకరణ ప్రతి సంవత్సరం అటవీశాఖ చేపడుతుందని అందులో ఏజెన్సీ జీల్లాలో తనికాకు సేకరణ కీలకమని ఆయనన్నారు.రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది గిరిజన గిరిజనేతర ప్రజలు తునికాకు సేకరణ పైఆధారపడి జీవనం సాగిస్తూ లబ్ది పోందుతున్నారన్నారు.లోడింగ్ అన్లోడింగ్ ఉల్టా పల్లా జట్కా సనులతో పరోక్షంగా వేలారిమందికి ఉపాది లభిస్తోందన్నారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తిన వెంటనే ఫిబ్రవరిలో ప్రూనింగ్ పనులు చేస్తారని ఫలితంగా నాణ్యత ఎక్కువ దిగుబడి వస్తుందని కాని ఈపని సకాలంటో జరగలేద న్నారు. అటవీశాఖ స్పందించడంలో జాప్యం జరిగిందని ఈ సీజన్ ద్వారా వచ్చే ఆదాయంలో గిరిజనులు అనేక ఆర్థిక కార్యకలాపాలను తమ పిల్లల కోసం వారి కుటుంమ పోషణ కోసం శుభకార్యాలను నిర్ణయించుకుంటారని తెలిపారు.ఈ సంవత్సరం ఇప్పటికి టెండర్లు కూడా పిలవకపోవడం వల్ల గిరిజనులు ఆందోనళన చెందుతున్నారని నర్సయ్యతెలిపారు ఏజేన్సీ ప్రాంతాలలో తునికాకు దోరికే ఏరియాలలో తునికాకు కార్మికులు గిరిజనులు ఉపాధి కోల్పోకుండా తక్షణమే ప్రక్రియ పూర్తి చేసీ తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని కోరారు.రాష్ట్రంలో ఉన్న వామపక్షవాదులు ప్రజాతంత్రవాదులు ఏకమై పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. అఖిల భారత కార్మికు సంఘూల కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఆద్యక్షుడు పానుగంటి నర్సయ్య ప్రభుత్వనికి డిమాండ్ చేశారు

## రోడ్డు పనులు మరిచితిరేమి?



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** ములుగు జిల్లా నర్సాపూర్ గ్రామం నుండి పాలంపేట గ్రామ మధ్యలో బిటి రోడ్డుకు పనులు ఏర్పాటు చేసి ఆదిలోని ఆ పనులను మరిచారు. ప్రయాణికులు రైతులు పొలాల వద్దకు పోవాలన్న వాహనాలు రావాలన్న కంకర ఉండడం వలన చాలా ఇబ్బందులకు గురువుతున్నారని అంటున్నారు. దాదాపు 7 నుండి 8 నెలలు అవుతున్న ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వలన రోడ్డు పనులు ఆగాయని గ్రామస్తులు అన్నారు. ఇంతకుముందున్న పాత రోడ్డు ఉంటే బాగుండేదని రోడ్డు పనులు చేయిస్తామని పనులు ప్రారంభించి కంకర పోసి వదిలేయడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు చొరవ తీసుకొని బిటి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక బుధవారం అనారోగ్యంతో మరణించగా గురువారం మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తల్లి దండ్రుల అకాల మరణంతో అనాథగా మిగిలిన చిన్నారి అర్చన కు తన ఫౌండేషన్ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కోలా సంపత్, గారే వెంకటస్వామి,గారే వెంకన్న, గారే కుమార్, అయిత సంపత్, గారే బిక్షపతి, గారే ఐలోని, గారే సమ్మయ్య పాల్గొన్నారు.

## అనాధ బాలికకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన దుబ్బరి రేణుక టిబి వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందగా గురువారం ఆమె భౌతికాయానికి టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి నివాళ్ళు అర్పించి చిన్నారి రచనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మానాన్నల అకాల మరణంతో అనాధ మిగిలిన చిన్నారి దుబ్బరి రచన సంరక్షణ బాధ్యతలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, లసహాయ సహకారాలతో తాను చేపడుతున్నానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాజీ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ రమేష్, గుగులోత్ విజయ్ నాయక్, గారే బిక్షపతి, ఎండి రఫీ, ఎస్కే రఫీ, మచ్చ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి సన్నిధిలో హీరో గోపీచంద్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానాన్ని గురువారం ఉదయం ప్రముఖ తెలుగు చిత్ర హీరో గోపీచంద్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గోపీచంద్కు ఆలయ సహాయ కమిషనర్, ఈవో శేషు భారతి స్వాగతం పలికారు. పూజ అనతరం ప్రధానర్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదం అందచేశారు. అనంతరం టీఎన్జీఓ భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సొసైటీ పాలకవర్గంతో కుటుంబ సమేతంగా వచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. టీఎన్జీఓ హన్మకొండ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, సెక్రటరీ బైరి సోమయ్య, కార్యవర్గ తదితరులు పాల్గొన్నారు.

